www.suryaa.com

సూర్య

18వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

బుధవారం 29, జనవరి 2025 పేజీలు - 8

# పది క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : మంగళవారం రాత్రి పెట్రోలింగ్‌లో భాగంగా వట్టి కోడు గ్రామ శివారులో అనుమానాస్పదంగా వెళుతున్న ఒక (మారుతి క్యారీ వ్యాన్) బండిని గుర్రంపోడు పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ వెంకన్న,హెూమ్ గార్డ్ చంద్రయ్య, తనిఖీ చేయగా పది క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం దొరకడం జరిగింది. గంటా వెంకన్న నరసింహులగూడెం కు చెందిన వ్యక్తి బోడపాడు నుండి నర్సింహులగూడెం గ్రామం నాంపల్లి మండలం కి తీసుకెళ్తున్నాడు అని విచారణలో తెలిసింది వెంటనే కేసు నమోదు చేయడం జరిగింది.

# ఎద్దులెక్క ఎదిగిరు - నల్గొండకు ఏం చేశారు

## - ఐటి టవర్ తాగుబోతులకు అడ్డా

## - గులాబిమయమైన నల్గొండ

## - రైతు మహాధర్నాలో కేటిఆర్





**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

నల్గొండ పట్టణమంతా గులాబిమయమైంది. ఎద్దెలెక్క ఎదిగిరు నల్గొండకు ఏం చేయలేదని వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటిఆర్ ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నల్గొండ క్లాక్‌టవర్ సెంటర్‌లో నిర్వహించిన రైతు మహాధర్నాకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆ పార్టీ కార్యకర్తలు రైతులు భారీగా తరలివచ్చారు. గుల్లాబిజెండాలో గడియారం సెంటర్ అంతా ఫ్లెక్సీలు, జండాలు, తోరనాలతో జిల్లా అంతటా గుత్తాబిమయ మైంది. రైతు మహధర్నాకు ముఖ్యఅతిధిగా పాల్గొన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఏ ఒక్క రైతుకు రైతు భరోసా, రుణ మాఫీ కాలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ వస్తే రైతుబంధు ఆగిపోతుందని చెప్పామని చెప్పినట్లే రైతు భరోసా పూర్తిస్థాయిలో రైతులకు ఇవ్వడం లేదని ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చాయని మళ్లీ అందుకే డబ్బులు వేస్తామని మాట మార్చారు. రుణ మాఫీ 100శాతం చేయలేదని 40%మందికి మాత్రమే చేశారని దీంతో మిగతా 2లో

# విద్యార్థులు ఇప్పటి నుంచే భవిష్యత్తుకు భాటలు వేసుకోవాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

కనగల్, మేజర్‌న్యూస్ : రైతులకు యూరియ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.మంగళవారం కనగల్ మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఫర్టీలైజరు దుఖనాధారులు యూరియను బ్లాక్‌లో విక్రయిస్తే షాపుల లైసెన్స్ రద్దు చేస్తామన్నారు.రైతుల అవసరం మేరకు అందుభాటులో ఉంచాలన్నారు.యారియ వివరాలను షాపులోని బోర్డులపై ఉంచాలని ఆదేశించారు.ఎక్కడై యూరియ సమస్యలు ఉంటే సంబందిత అధికారులకు తెలియజేయాలన్నారు.అనంతరం కనగల్ హైస్కూల్‌ను,కేజీబివి సందిర్శించి మంత్రి ఆదేశానుసారం అదనపు గదుల నిర్మాణం,మరుగు దోడ్ల తదితర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు.విద్యార్థులు తమ భవిష్యత్తుకు ఇక్కడి నుంచే భాటలు వేసుకుని ఉన్నత చదువులు చ దవాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందుతుందన్నారు.విద్యార్థులకు మంచి భోజనంను అందివ్వాలని సూచించారు. విద్యార్థులకు కొంత సమయంలో పాఠాలను బోదించారు.అంతకు ముందు కనగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆమే సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేసారు.రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీసారు.మందుల స్టాక్ వివరాలను సిబ్బందిని అడిగి తెలసుకున్నారు.నూతనంగా నిర్మించిన ఆసుపత్రి కొత్త భవనం పరిశీలించారు.ఇటీవల ఆరోగ్య కేంద్రానికి పంపిణీ చేసిన నూతన సామగ్రిని పరిశీలించారు.ఆయా కార్యక్రమంలో తహసీల్దారు పద్మ,వైద్యాధికారి డాక్టర్ రామకృష్ణ,ఎంఈవో పద్మ,ప్రదానోపాధ్యాయులు విజభార్గవి,మాజీ సర్పంచ్ నర్సింగు సునిత కృష్ణయ్యగౌడ్,డిటీ పార్వతమ్మ,ఏఈవో నవీన్, అభిలాష్,పంచాయితీ కార్యదర్శి వీరబాబు,ఆయా శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరిణి చెంతగల ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసా గాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారా ధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం పురోహితులు భార్గవాచా ర్యులు, అర్చకులు ఫణీంద్ర ఆచార్యు లు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూ రం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు.పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 29,79,250/-

# ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా సాగర్ ఏరియా ఆసుపత్రిలో సౌకర్యాలు

## - ఎమర్జెన్సీ, క్యాజువాలిటీ, ప్రసవాలకు సాగర్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలందరూ సాగర్ ఏరియా ఆసుత్రిని వినియోగించుకోవాలి

## - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో**

సాగర్ ఏరియా ఆసుపత్రిలో ప్రైవేట్ ఆస్పత్రులకు పోటీపడే విధంగా వైద్య సౌకర్యాలు, ఆధునాతన యంత్ర పరికరాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అత్యవసర సేవలు, క్యాజువాలిటీ, సాధారణ ప్రసవాలకు సాగర్ ఏరియా ఆసుపత్రి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంగళవారం ఆమె సాగర్ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి, క్యాజు వాలిటీ, ఎమర్జెన్సీ, ఎంసిహెచ్, లేబర్ తదితర వార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఎం.హరికృష్ణ, ఆస్పత్రి డాక్టర్లతో మాత, శిశు సంరక్షణ, ప్రసవాలు తదితర అంశాలపై సమీక్షించారు. ఏరియా ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నందున ప్రసవాలతో పాటు, మాత, శిశు సంరక్షణకు డాక్టర్లు కృషి చేయాలని అన్నారు. ఎమర్జెన్సీ, క్యాజు వాలిటీ సేవలతో పాటు, సాధారణ ప్రసవాలను పెంపొం దించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లకుండా ఏరియా ఆసుపత్రికి వచ్చి మిగతా 2లో

# రైతు మహాధర్నాకు తరలి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : నల్లగొండలో జనవరి 28న బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు మహా ధర్నా కార్యక్రమానికి తుంగతుర్తి మండలం నుండి మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు బయలు దేరినారు. వెళ్లిన వారిలో జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్, దొంగరి శ్రీనివాస్, తడక మల్ల రవి, మట్టి పల్లి వెంకట్, తునికి సాయిలు, కె.గోపాల్ రెడ్డి, బర్ల సోమన్న, గాజుల యాదగిరి, గోపగాని శ్రీను, మల్లెపాక రాములు, మల్యాలా రాములు, గునిగంటి యాదగిరి, కలకొట్ల అలిజార్,జటంగి రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**చివ్వెంల :** నల్లగొండ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన రైతు




మహాధర్నాకు మండలంలోని కార్యకర్తలు భారీ ఎత్తున తరలివెళ్ళారు. మంగళవారం మండల కేంద్రంలో పిఏసిఎస్ చైర్మన్ మారినేని సుధీర్ రావు ఆధ్వర్యంలో 10 వాహనాలలో 100 మంది కార్యకర్తలు రైతు ధర్నాకు వెళ్ళారు. ఈ సందర్భంగా మారినేని సుధీర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మాయ మాటలు చెప్పి ఇప్పుడు రైతులను మోసం చేస్తుందని మండిపడ్డారు. సంవత్సర కాలంలో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ధరావత్ కుమారిబాబు నాయక్, నాయకులు శిగ వీరస్వామి, శిగ శ్రీను, ఇంకేంటి చిన్న వెంకన్న, ఆంజనేయులు, నగేష్, బయ్యా వెంకన్న, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక



విధానాలకు నిరసనగా మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగిన రైతు మహాధర్నాకు స్థానిక బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.తరలివెళ్లిన వారిలో మాజీ జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్, కెఎల్ఎన్‌రెడ్డి, అబ్దుల్‌నబీ, గువ్వల వీరయ్య,మాజీ సర్పంచ్‌లు అన్నెం శిరీషకొండారెడ్డి,గుజ్జుల సుజాత అంజిరెడ్డి,కీత జయమ్మధనమూర్తి,పల్లె నాగిరెడ్డి, కామిశెట్టి వెంకటేశ్వర్లు, రెక్కల శంభిరెడ్డి, రామిశెట్టి రాము,పారేపల్లి నరసింహారావు,చంద్రమౌళి,జడ అంజి, శ్రీనివాసాచారి, గబ్బి రాము,జక్కుల వెంకటేష్,అమరోజి నాగరాజు,వేముల అఖిల్, మేరిగ సాయి,సారెడ్డి భాస్కర్‌రెడ్డి, నందిరె డ్డి సైదిరెడ్డి, వీరమల్ల సుంద రయ్య,మునీర్, నరసింహారావు, చింతకుంట్ల శ్రీను, గండు సైదులు,మాడ్గుల పరశురాం, గురువారెడ్డి, బ్రహ్మరెడ్డి,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**సూర్యాపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి నల్లగొండలో జరిగే రైతుమహాధర్నాకు తరలివెళ్ళే వాహనాలను జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ పాలన సాగిస్తుందని మండిపడ్డారు. రైతుబరోసా ఎకరానికి 15వేలు ఇస్తానని చెప్పి కేవలం 12వేలకే పరిమితమైందని, కౌలు రైతులను గుర్తించకపోవడం దారుణమన్నారు. కృష్ణా జలాల విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా



వ్యవహరిస్తుందని ఆరోపించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చేలా టిఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ చేపట్టిన రైతు మహాధర్నాకు ప్రజలంతా మద్దతు ఇస్తున్నారని తెలిపారు. రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లతీఫ్, సందీప్, కళ్యాణ్, ధర్మపురం గ్రామ మాజీ సర్పంచ్ నెమ్మాది నగేష్, వేణు, కక్కిరేణి వెంకటేష్, కార్తీక్, నున్న యాదగిరి, దొంగరి లింగస్వామి, రాజశేఖర్, సైదులు పాల్గొన్నారు.

**నేరేడుచర్ల :** కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగిన రైతు మహాధర్నాకు పట్టణంతో పాటు మండలానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు.

**నూతనకల్ :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల



నుండి నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగుతున్న రైతు మహాధర్నా కు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళవారం బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులను విస్మరించిందని రుణమాఫీ చేయడంలోనూ రైతు భరోసా అందించడంలోనూ అన్ని రకాల పథకాలను అందించడంలోనూ విఫలమైందని, కావున ప్రజలకు న్యాయం జరిగే విధంగా వారి పక్షాన పోరాటం చేయాలనే అకుంఠిత దీక్షతో ఈ రైతు మహా ధర్నా చేపట్టడం జరిగిందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, మండల అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్, మాజీ వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, మాజీ ఎంపీటీసీ గాడుదుల రజిత లింగరాజు యాదవ్, మాజీ సర్పంచ్ కొచ్చర్ల బాబు, నాయకులు కనకటి లింగన్న, ఉప్పుల వీరు యాదవ్, కోటేష్,మల్లయ్య, గంగరబోయిన వెంకన్న వీరమల్ల యాదగిరి, చూడి లింగారెడ్డి, మందడి సోమిరెడ్డి, సంపత్, ఆంజనేయులు, ఆయా గ్రామాల కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షునిగా పైళ్ల

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైళ్ల సోమిరెడ్డిను కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియామకం చేస్తూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నియామకపత్రం అందజేశారు. సోమిరెడ్డి మొదటి నుంచి కాంగ్రెస్‌లో కరుడుగట్టిన నాయకుడిగా పనిచేశారు. పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా ఆయన పార్టీని నమ్ముకుని పని చేస్తున్నారు. పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వంలో పలువురు నాయకులు పార్టీని వదిలేసి అధికారం కోసం బీఆర్ఎస్ లోకి వెళ్లినా ఆయన మాత్రం కార్యకర్తలకు అండగా నిలిచారు. అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్ గెలుపులో ఆయన కీలకంగా పని చేశారు. సోమిరెడ్డి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులు కావడం పట్ల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

వైద్య సేవలు పొందాలని సూచించారు. సాగర్ ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, ముఖ్యంగా అధునాతన యంత్ర పరికరాలు ఉన్నాయని, ఈ ఆసుపత్రికి ఎన్నో ఏళ్ల చరిత్ర ఉందని దివంగత ప్రధాని నెహ్రూ హయాంలో శంకుస్థాపన చేసిన ఈ ఆసుపత్రికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. అలాగే ఇక్కడి డాక్టర్లు సైతం ప్రతిభావంతులు ఉన్నారని, మంచి వైద్య సేవలు అందిస్తున్నారని ఆమె అభినందించారు. ఆస్పత్రికి కావాల్సిన ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, 102 అంబులెన్స్ వాహనం డ్రైవర్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాత ఆస్పత్రి భవనాన్ని పరిశీలించారు. ఆస్పత్రి ఆర్ఎంవో, గైనకాలజిస్ట్, ఇతర డాక్టర్లు ఉన్నారు.

# ఎద్దులెక్క ఎదిగిరు – నల్గొండకు ఏం చేశారు

(మొదటిపేజీ తరువాయి)

గ్రామసభలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను, అధికారులను నిలదీస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ నుండే కాంగ్రెస్‌ను చీల్చి చెండాలని పోరాటం మొదలైందని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన మంత్రులై, జిల్లాలో కాంగ్రెస్ నేతలు ఎద్దేలెక్క ఎదిగారని నల్గొండకు ఎం చేయలేదని, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఓవర్ యాక్షన్ చేస్తున్నాడని కోమటిరెడ్డికి దమ్మొంటే మీటింగ్ మీటింగ్ పెట్టి ఓం ఒఏ అభివృద్ధికి చేశారో తెలిపానపి మహాధార్నాకు హైకోర్టు అనుమతి ఇచ్చిందని ధన్యవాదాలు తెలిపారు. న్యాయం బతికే ఉందనిఅధికారుల్లారా జాగ్రత్త... మళ్ళీ మేమే వస్తాం అన్ని చూసుకుంటం అధికారులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు మహమూద్ అలీ, నిరంజన్‌రెడ్డి, మధుసదనా చారి, బడుగు లింగయ్య యాదవ్, జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రవీంద్రకుమార్, చిరుమర్తి లింగయ్య, గాదరి కిశోర్, బొల్లం మల్లయ్య, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లలో పారదర్శకత పాటించండి

**– ఎస్.శివలింగం**

భువనగిరి, మేజర్‌న్యూస్ : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల ఎంపికలో రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా ఎస్సీ, ఎస్టీ, బిసి రిజర్వేషన్లు ప్రకటించాలని కోరుతూ దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతు గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. రాజకీయ జోక్యం లేకుండా జనాభా ధమాషా ప్రకారం మాత్రమే గ్రామాలలో రిజర్వేషన్ల ప్రక్రియ చేపట్టాలని అప్పుడు మాత్రమే నిజమైన అర్హత ఉన్న గ్రామాల ఎస్సీ, ఎస్టీ, బీసీలకు న్యాయం జరుగుతుందని, అలాగే పారదర్శకత ఉంటుందని, వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఉప సర్పంచ్ ల ఫోరమ్ మాజీ జిల్లా అధ్యక్షుడు రేపాక స్వామి తదితరులు ఉన్నారు.

## శివాని ఆర్ట్స్ అవార్డు అందుకున్న

# స్వచ్ఛంద సామాజిక సేవకుడు కోక బిక్షం

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఈసీ మెంబర్, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు డాక్టర్ కోక బిక్షం శివాని ఆర్ట్స్, వ్యాస కళాక్షేత్రం వారి ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు అందుకున్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కళాకారులకు, వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందించిన వ్యక్తులకు శివాని ఆర్ట్స్ సంస్థ నిర్వాహకులు అవార్డులు ప్రధానం చేశారని తెలిపారు. తాను చేస్తున్న పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను గుర్తించి తనకు అవార్డు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.తన సేవలను గుర్తించి అవార్డు అందించిన శివాని ఆర్ట్స్ గౌరవ అధ్యక్షులు దొంతి శిల్పారెడ్డికి, వ్యవస్థాపకులు బాపనపల్లి పరమేశ్వర్ కు, వ్యాస కళాక్షేత్రం ఫౌండర్ పెర్మల వేదవ్యాస్ వెంకటేష్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీపి రామదాసు, నంది అవార్డు గ్రహీత ఖబీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఏసిబికి చిక్కిన తిరుమలగిరి ఎస్ఐ, కానిస్టేబుల్



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్సై సురేష్, కానిస్టేబుల్ నాగరాజు లక్ష రూపాయలు లంచం తీసుకుంటు ఏసిబికి పట్టుబడ్డారు. ఎస్ఐ సురేష్ బాదితుల దగ్గర నుండి 3 లక్షల రూపాయలు డిమాండ్ చేశారని మొదటగా ఫోన్ పే ద్వార 30 వేలు, తీసుకొని పిర్యాదుదారుడిని అరెస్ట్ చేయకుండ ఉంటడానికి మరో 30వేల రూపాయలు పెట్రోల్ బంక్ ద్వారా తిసుకున్నారని, కానిస్టెబుల్ స్వతహాగా 10 వేల రూ.ఫోన్ పే ద్వారా తిసుకున్నారని, 70 వేల రూ. కానిస్టెబుల్ నాగరాజు తిసుకుంటుండగా పట్టుకున్నట్లు ఏసిబీ అదికారులూ తెలిపారు. ఈ దాడులల్లో డిఎస్‌పి జగదీష్ చందర్, సిఐలు వెంకటరావు, రామారావు, 17 మంది అధికారులు పాల్గొన్నారు.

# 9.3 కేజీల గంజాయి పట్టివేత

## ముగ్గురు యువకుల అరెస్టు



కోదాడ, మేజర్‌న్యూస్ : మోతే మండలం మామిళ్లగూడెం టోల్ ప్లాజా వద్ద గంజాయి తరలిస్తున్న ముగ్గురు యువకులను మూతి మండల పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. డిఎస్పి శ్రీధర్ రెడ్డి కోదాడలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. మోతే ఎస్ఐ ఆధ్వర్యంలో సిబ్బంది మామిల్లగూడెం సమీపంలోని టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురు యువకులు భద్రాచలం నుండి హైదరాబాద్ కు స్కూటీపై వెళ్తుండగా అనుమానంతో వారి ఆపి తనిఖీ చేయగా వారి వద్ద 9.3 కేజీల గంజాయి పట్టుబడినట్టు తెలిపారు. ఆ ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకొని విచారించగా గతంలో చేసిన నేరాలను ఒప్పుకున్నట్టు తెలిపారు. గురు యువకులు పాత నేరస్థులేనని అన్నారు. ముగ్గురు పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందికి రివార్లను డిఎస్పి శ్రీధర్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మునగాల సీఐ, మోతే ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

# రైతు మహాధర్నా విజవంతం

## చాడ కిషన్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు మహాధర్నా విజయవంతమైంది. ఈ మహాధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మాజీ నల్గొండ జడ్పీ ఛైర్మన్ బండ నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. రైతుబంధు డబ్బులు ఆపడానికి రేవంత్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారు. మార్చి 31 వరకూ రుణమాఫీ కొనసాగుతుందని చెబుతున్నారు కానీ ఏ సంవత్సరమో చెప్పడం లేదు. నల్లగొండ నుంచి కాంగ్రెస్ వ్యతిరేక పోరాటం ప్రారంభం. కాంగ్రెసోళ్లు మళ్లీ ఓట్ల కోసం వస్తారు నిలదీయండి. నల్లగొండ నుండే కాంగ్రెస్‌ను చీల్చి చెండాడాలి.

# పదవులు ఉన్నా లేకున్నా పట్టణాభివృద్ధే లక్ష్యం

## బుర్రి శ్రీనివాస్ రెడ్డి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : పదవులు ఉన్నా లేకున్నా ప్రజల సమస్యల పరిష్కారం, పట్టణాభివృద్ధి కోసం తమ వంతుగా కృషి చేయడం జరుగుతుందని నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం నల్గొండ పట్టణంలోని 47 వార్డు విద్యానగర్ పార్కులో విద్యానగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌గా పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా అబ్బ గోని రమేష్ గౌడ్ - కవిత దంపతులకు ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ గా పట్టణ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండ పట్టణంలోని కోట్లాది రూపాయలతో పలు వార్డులలో ఎన్నో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పదవి ఉన్నా లేకపోయినా పట్టణ అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా పట్టణ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా తాను ప్రజలకు అందుబాటులో ఉండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని వినియోగించుకుంటూ సంతోషంగా తమ పదవి కాలాన్ని పూర్తి చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యానగర్ కాలనీవాసులు, విద్యానగర్ అభివృద్ధి కమిటీ సభ్యులు, వార్డుకు చెందిన వివిధ కాలనీల ప్రజలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్ గంజాయిలపై అవగాహన

## డిఎస్పి శ్రీధర్ రెడ్డి, రూరల్ రజిత రెడ్డి

కోదాడ, మేజర్‌న్యూస్ : సామాజిక అంశాలు, రోడ్డు భద్రత మాదకద్రవ్యాల నిర్మూలన పై అనంతగిరి మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల నందు మంగళవారం జరిగిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి లు పాల్గొన్నారు. ముందుగా పోలీసు కళాబృందం సభ్యులు సామాజిక అంశాలు రోడ్డు ప్రమాదాలు మాదకద్రవ్యాల నిర్మూలన యువత ఆదర్శాలు యువత లక్ష్యాలు పలు అంశాలపై ఆటపాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం డిఎస్పి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలు,చెడు అలవాట్లకు లోనై వారి బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని ఆవేదన చేశారు. ప్రతి ఒక్క విద్యార్థి యువత సామాజిక భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో మంచి చెడుల పట్ల అవగాహన ఉండాలని, ప్రమాదాలను గుర్తించాలని కోరారు. ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించడం వల్ల వారి కుటుంబం వీధిపాలవుతుందని రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని మరీ ముఖ్యంగా యువత అజాగ్రత్తగా వాహనాలు నడపొద్దని కోరారు. మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో యువత ప్రాథమిక భూమిక పోషించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో నందు అనురాగ్ ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ చైర్మన్ జయపాల్ రెడ్డి, పాండురంగ ప్రసాద్, భూపతి రావు, ఇన్చార్జి ప్రిన్సిపల్ శివప్రసాద్, జాతీయ సేవా సంస్థ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, పోలీస్ కళాబృందం ఇన్చార్జ్ యల్లయ్య , గోపయ్య, కృష్ణ, నాగార్జున, ఈశ్వర చారి, గురులింగం, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ జానీ పాషా, రవీందర్ నాయక్, సాయి కృష్ణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# "తొగట సంఘానికి" కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## - చిన్నాబత్తిని బాలరాజు



భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో గుర్తింపు పొందిన కుల సంఘాల జాబితాలో" తోగట సంఘం"ను కూడ చేర్చాలని యూనివర్సల్ తొగట క్రిస్టియన్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్నాబత్తిన బాలరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలవడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీని ఘనంగా సన్మానించినారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తొగట సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, తొగట సంఘాన్ని తెలంగాణ ప్రభుత్వం గుర్తించిన సంఘాల జాబితాలో చేర్చాలని, అన్ని కుల సంఘాలకు ఉన్నట్లే తొగట సంఘానికి మండల, జిల్లా రాష్ట్రస్థాయిలో స్వంత భవనాలను ఏర్పాటు చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించాలని, తొగట సంఘస్తులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ దృష్టిని తీసుకుపోయి పరిష్కరించుటకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినారు. బడుగు బలహీన వర్గాల సమస్యలను తీర్చడంలో కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు గోవింద్. చిన్నయ్య, పసల బాలరాజు, తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లో భాగమైన జూనియర్ రెడ్ క్రాస్ సొసైటీ యూనిట్ ను జిల్లాలో మొట్టమొదటిసారిగా యాదగిరిగుట్ట పట్టణంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో మంగళవారం రోజు రెడ్ క్రాస్ డివిజన్ కమిటీ చైర్మన్ సద్ది వెంకట్ రెడ్డి , జూనియర్ రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్స్ డాక్టర్.శేక్.హమీద్ పాష ,ఎం రాజి రెడ్డి , ఎస్.ఉపేందర్ రావు, ఐలేని రాంరెడ్డి కలసి ప్రారంభించి, నూతనంగా ఏర్పడిన జూనియర్ రెడ్ క్రాస్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ తదుపరి సమావేశంలో మాట్లాడుతూ పిల్లలు విద్యార్థి దశలోనే సేవ భావం అలవరుచుకోవడానికి జూనియర్ రెడ్ క్రాస్ ఏంతగనో సహాయపడుతుందని వారన్నారు. జూనియర్ రెడ్ క్రాస్ పాఠశాలల్లో నిర్వహించబడే సమూహ ఉద్యమం లాంటిది అన్నారు. విద్యార్థులలో మానవతా వాదం, సమాజసేవ, ఆరోగ్యం భద్రత వంటి విషయాలపై అవగాహన పెంచడం దీని లక్ష్యమని అన్నారు.అనంతరం మోత్కూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమంత్ విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించి,సిపిఆర్ ఎలా చేయాలో ప్రాక్టికల్ గా నేర్పించారు.ఈ కార్యక్రమంలో 6 నుండి 10 తరగతుల విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సూర్య



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు భీమనపల్లి యాదయ్య అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు ఒకరికొకరు సహకారంతో గ్రామ శాఖ అధ్యక్షులు బోయపర్తి సురేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి రూ. 18500/- రూపాయలను ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డోకూరు వేణుగోపాల్ రెడ్డి, నెల్లికంటి యాదయ్య, వీరమల్ల పురుషోత్తం, మొగుదాల శ్యామల, దాసరి శ్రీశైలం, దాం శంకర్, డాక్టర్ వెంకటేశం, వీరమల్ల క్రాంతి, ఎడ్ల రామలింగయ్య, సూర శంకరయ్య, రమేష్, సాయిలు, వీరమల్ల వసంత్, వీరమల్ల కాశయ్య, సూర రమేష్, బూస నరసింహ, బోయపర్తి సైదులు, జీడిమెట్ల సైదులు, గోపాలు, ముక్తేశ్వరరావు పాల్గొన్నారు.

### అంగన్‌వాడీ పాఠశాల అభివృద్ధికి

# నా వంతు సహాయ సహకారాలు అందిస్తా

### మునుగోడు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : అంగన్‌వాడీ పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని 2 వ అంగన్వాడీ సెంటర్ కు తన సొంత ఖర్చులతో సెంటర్‌కు కావలసిన వంట సామాగ్రినీ అంగన్వాడి టీచర్ పద్మ, ఆయాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో మునుగోడు మండల కేంద్రంలో ఆపదలో ఉన్నవారికి ఆదుకుంటునానన్ని తెలిపారు. అంగన్వాన్ సెంటర్ లో వంట సామాగ్రి లేదని సిబ్బంది తెలుపగా చిన్నారులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో అంగన్వాడీ సెంటర్‌కు అందించాననీ పేర్కొన్నారు.

ఫోటోరైటప్ ః సన్మానిస్తున్న దృశ్యం (28ఎస్ఆర్‌పిటి06)

# వైద్యారోగ్య శాఖలో ఉత్తమ ఉద్యోగిగా వెంకటయ్య

చిట్యాల, మేజర్‌న్యూస్ ః వైద్య ఆరోగ్య శాఖలో మలేరియా విభాగము ఫీల్డ్ వర్క్ విభాగంలో పనిచేస్తున్న ఏ వెంకటయ్యకు ఉత్తమ ఉద్యోగిగా అవార్డు లభించింది. దీంతో మలేరియా విభాగంలో పనిచేస్తున్న ప్రోగ్రాం అధికారి డా. నాజియా, ఏఎంఓ మోతిలాల్, శ్రీనివాస్, రాజు సన్మానించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి ఇదేవిధంగా అందరూ సత్ప్రవర్తనతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని కష్టపడి పనిచేసే ప్రతి



ఒక్కరికి ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు. మలేరియా విభాగం ద్వారా ప్రజలకు మరిన్ని సేవలందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకన్న, రమేష్, ఆంజనేయులు, మారుతి, వెంకన్న, శశిధర్, పొడ్వాల్ పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



చింతలపాలెం,మేజర్‌న్యూస్ః మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్‌పిఎస్ సంస్థాల నిర్మాణం బలోపేతం చేయడ ంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని అడ్లూరు గ్రామంలో ఎంఆర్‌పిఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు కణితి ప్రశాంత్‌మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. ఎంఆర్‌పిఎస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఇంజమూరి వీరయ్య, ఉపాధ్యక్షులుగా కందుకూరి గోపి,ప్రధాన కార్యదర్శిగా కందుకూరి పుల్లయ్య, సహాయ కార్యదర్శిగా కందుకూరి శ్రీకాంత్,గౌరవ సలహాదారునిగా కొమ్ము వెంకటేశ్వర్లనుఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 7వ తేదీన జరిగే ఛలో హైదరాబాద్ వెయ్యి గొంతులు,లక్ష డప్పుల ప్రదర్శన విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల ఉపాధ్యక్షుడు చింత్రియాల రామారావు, మండల నాయకులు కందుకూరి నరసింహారావు,ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# జడ్‌పిహెచ్‌ఎస్‌కు క్రీడా సామాగ్రి పంపిణీ




నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః పిఎం జెఎఫ్ లయన్ రేపాల మదన్మోహన్ సౌజన్యంతో రూ. 10 వేల విలువ కలిగిన క్రీడా సామాగ్రిని పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లయన్స్ ఆధ్వర్యంలో మంగళవారం అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం బట్టు మధు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మదన్‌మోహన్ మాట్లాడుతూ విద్యార్థుల శారీరక,మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జిలకర్ర రామస్వామి, పోరెడ్డి శ్రీరాంరెడ్డి, కంభంపాటి కోటేశ్వరరావు,గుండ్రెడ్డి సైదిరెడ్డి, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి,సరికొప్పుల నాగేశ్వరరావు,ఉపాధ్యాయులు సైదులు, రషీద్‌ఖాన్, కొణతం వెంకటరెడ్డి,యడవల్లి జానయ్య,నెమ్మది వెంకటేశ్వర్లు, యాదగిరి, కురివెళ్ల శ్రీనివాసరావు, మాధవి,అన్నపూర్ణ,భానుమతి, నాగమణి పాల్గొన్నారు.

# నూతన చెక్‌పోస్టు ప్రారంభం

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః వ్యవసాయ మార్కెట్ కమిటీ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో మండలంలోని చిల్లేపల్లి గ్రామంలో నూతన చెక్ పోస్టును వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్ పర్సన్ బెల్లంకొండ విజయలక్ష్మీనరసింహారావు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, పాలకవర్గ కమిటీ



సభ్యులు మచ్చ శ్రీను,అనిరెడ్డి మధుసూధన్‌రెడ్డి, దండ సంజీవరెడ్డి,యలంచెర్వు బాలరెడ్డి,మార్కెట్ కమిటీ కార్యదర్శి సన్నీ,సూపర్‌వైజర్ ఎం.డి సమియుద్దిన్, సిబ్బంది పాల్గొన్నారు.

# వాసవివనితా క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కందిబండ షబీనా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. మృతురాలి కుమార్తె అయిన కందిబండ సాన్విత ఉజ్వల భవిష్యత్తు కోసం స్థానిక వాసవి,వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందచేశారు. సాన్విత భవిష్యత్తు అవసరాల దృష్ట్యా పోస్టాఫీస్‌లో సుకన్య సమృద్ధి యోజన పథకంలో డిపాజిట్ చేసి పాస్ పుస్తకాన్ని అందచేశారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మీ,గరిణె అరుణకుమారి,రాచకొండ శ్రీనివాసరావు,క ందిబండ శ్రీనివాసరావు,గెల్లి లక్ష్మీనరసింహారావు, ఈగ శ్రీనివాసరావు, అయిత సుమంత్,చెరుకు కవిత,గోళ్ల సుధాకర్,పాల్వాయి కృష్ణమూర్తి, ఊటుకూరి నటరాజ్,గుండా సత్యనారాయణ, మాశెట్టి సైదయ్య, గజ్జల కోటేశ్వరరావు, పొలిశెట్టి వెంకటేశ్వర్లు,జూలూరు అశోక్,గరిణె లక్ష్మీ నారాయణప్రసాద్, కందిబండ యాదగిరి పాల్గొన్నారు.

# పంట పొలాలను పరిశీలించిన ఏఈవోలు



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని పెంచికల్‌దిన్నె గ్రామంలో వరి పంట పొలాలను మండల వ్యవ సాయ అధికారి జావేద్ పరిశీలించారు. చిట్ట రకాలను సాగు చేస్తున్న పొలాలల్లో తల్లి,పిల్లకర్రలు ఈనడం జరుగు తుందని రైతులు సమస్యను ఏవో దృష్టికి తీసుకవెళ్లారు. ఈ సమస్య అధికంగా 110 నుండి 120 రోజుల పంట కాలం గల వరిపంట సాగు చేసినవారు,నవంబర్ నెలలో విత్తనం వేసుకున్న వారికి చలి కారణంగా ఈ సమస్య అధికంగా ఉన్నదన్నారు. తక్కువ పంట కాలం గల వరి పైరుకు చలి తట్టుకునే స్వభావం ఉండని కారణంగా తల్లికర్రలు ఈనడం వలన ఈ సమస్య వస్తున్నదని ఏవో రైతులకు తెలియజేశారు. సరైన పోషకాలను పిచికారీ చేయడం వలన ఈ సమస్యను కొంత వరకు అధిగమించవచ్చన్నారు. చలి తగ్గి ఎండలు మంచిగా ఉన్నట్లయితే పంట పొలాలు తొందరగా రికవరీ అయ్యే అవకాశం ఉన్నదన్నారు. ఇంకా వేరే సమస్య ఉందా అనేది తెలపడం కొరకు ఉన్నతాధికారులకు నివేదిక అందచేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు అన్వేష్,స్నేహ,నిర్మల రైతులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామివారికి పంచామృతా అభిషేక పూజలు

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః మండలంలోని బూరుగడ్డ గ్రామంలో గల శ్రీఆదివరాహా లక్ష్మీ నరసింహా వేణుగోపాలస్వామి దేవాలయంలో క్షేత్రపాలకుడైన ఆంజనే యస్వామివారికి అర్చకులు హరీష్‌కుమారచార్యులు పంచామృతాభిషేకం, 108 త మలపాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు,పండ్లు నారికేళము,పులిహోర, వడమాల,ప్రసాద నివేదనేలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమాలను నిర్వహించారు.కార్యక్రమంలోఆలయ చైర్మన్ యరగాని గురవయ్య,ధర్మకర్తలు అంజయ్య,హరీష్, నరసింహారావు,కృష్ణ ప్రసాద్,హనుమంతరావు , కవిత,ఆలయ ఈవో లక్ష్మణ్‌రావు,గుండా సాయి, బెల్లంకొండ స్వప్న,ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.



# అమూల్య కాలనిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## చేసిన బుర్రి శ్రీనివాస్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలోని 19వ వార్డు అమూల్య కాలనీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి. నల్లగొండ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మార్గదర్శనంలో కట్టుబడి ఉన్నామని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని పానగల్ రోడ్డు 19వ వార్డులోని అమూల్య కాలనీలో పార్కు సుందరీకరణ, సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కౌన్సిలర్ గోగుల రాములమ్మలతో కలసి శంకుస్థాపన చేశారు. అమూల్య కాలనీ పార్కు అభివృద్ధికి, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి, కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి మున్సిపల్ నిధుల నుండి కేటాయించామని తెలిపారు. పానగల్ రోడ్డు ప్రాంతం శరవేగంగా విస్తరిస్తున్నందున నూతనంగా ఏర్పడిన కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో చేపట్టినట్లు తెలిపారు. నల్లగొండ పట్టణంలో అంతర్గత డ్రైనేజీల నిర్మాణం మొదటగా 19గా వార్డులోనే ప్రారంభించి దాదాపు పూర్తి దశకు చేరుకున్నాయని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టిన కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం కూడా పూర్తి చేస్తామని తెలిపారు. నల్లగొండ మున్సిపాలిటీని గౌరవ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో అభివృద్ధి పథంలో తీసుకుపోవడానికి భవిష్యత్తులో మరోమారు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని పట్టణ ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గం విజయవంతంగా పూర్తి అవుతున్న సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ గోగుల రాములమ్మ గార్లను అమూల్య కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పీఏ మధుసూదన్ రెడ్డి, వార్డు నాయకులు గోగుల గణేష్,కొప్పు శ్రీకాంత్, కొండేటి నరేష్,నర్సిరెడ్డి, కొప్పు కృష్ణ, యాట వీరారెడ్డి, విజయ్, శేషు కుమార్, సుజాత, స్వప్న, ప్రసన్న, రేణుక, అమూల్య కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అంబటి అంజయ్య, ఉపాధ్యక్షులు తరాల పరమేశ్ యాదవ్, సలహాదారులు కక్కిరేణి శ్రీనివాస్, తండు భానుప్రకాష్ గౌడ్, గుండగోని యాదయ్య, లక్ష్మణమూర్తి, రేణుక, కున్ రెడ్డి నర్సింహారెడ్డి, కాస్పరాజు సైదులు, శంకర్ బాబు, భుజంగరావు, వీరారెడ్డి, ముక్కాముల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# గీతా పనివారల జిల్లా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నూతనకల్, మేజర్‌న్యూస్ : గీతా పనివారల జిల్లా సంఘం నూతన క్యాలెండర్ ను మంగళవారం మండల కేంద్రంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీతా కార్మికుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను త్వరలోనే తప్పకుండా నెరవేరుస్తుందని గీతా కార్మికులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గీతా పని వారల జిల్లా సంఘం అధ్యక్షుడు తొట్ల ప్రభాకర్ గౌడ్, సొసైటీ అధ్యక్షుడు బూడిద మల్లయ్య గౌడ్, నాయకులు బండపల్లి సాగర్, మద్దెల రామ్మూర్తి, మొగుళ్ల వెంకన్న, బండపల్లి మహేష్, గణేష్ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే బెల్టుల ప్రధానోత్సవం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్టాండర్డ్ షిటూరియో ఇంటర్నేషనల్ కరాటేడు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో గ్రాండ్ మాస్టర్ పి.బాలరాజు విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల శారీర దారుఢ్యత, క్రమశిక్షణ తో పాటు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కరాటే, జూడో నేర్చుకోవడం వలన విద్యార్థులకు, యువతీ యువకులకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉన్నదని, తల్లిదండ్రులు ఇలాంటి మార్షల్ ఆర్ట్ లో శిక్షణ ఇప్పించాలని వారు తెలిపారు. బెల్టులు పొందిన విద్యార్థులలో ఎన్ సాక్షి, ఎం.అద్వైత, కె.శివకృష్ణ బ్రౌన్ బెల్ట్‌లు సాధించారని, పి.సంజయ్. పరుపుల్ బెల్ట్, ఆర్ యశశ్రీ బ్లూ బెల్ట్, ఎన్ సోనాక్షి గ్రీన్ బెల్ట్, ఎం.ప్రీతిక గ్రీన్ బెల్ట్, బి.శ్రీరామ చారి, బి.శ్రీలలిత, ఏ.అంజిత్, ఏ.సిరివెన్నెల, కె.శ్రేయాన్స్, ఎం హర్షవర్ధన్ ఆరంజ్ బెల్టులు, పి.లేక్షశ్రీ, బి.మధుశ్రీ, బి.అక్షయ్, డి.అనుశ్రీ, డి తనుశ్రీ, పి.అభి శ్రీ, సిహెచ్ శ్రీహర్షిని, కె.అపూర్వ ఎల్లో బెల్టులు సాధించినారని సీనియర్ కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్ స్ట్రక్చర్ కనుకు రాజు, చొల్లేటి నరేష్,పుల్కరం నిఖిల్ ఊర మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు వాగులోకి నీరు రాకుండా అడ్డుకట్టలు

మోత్కూర్, మేజర్‌న్యూస్ : గుండాల మండలం అనంతారం గ్రామంలో వాగులోకి గోదావరి నీళ్లు వస్తుండగా అక్కడి వంతెన దగ్గర గడ్డిమోపులు, సిమెంట్ బస్తాలు, సిమెంట్ బిల్లలు అడ్డం వేసి కిందికి నీరు రాకుండా ఆ ప్రాంతవాసులు కొందరు



అడ్డుకుంటున్నారు. దీంతో మోత్కూర్ తో పాటు, క్రింది ప్రాంతాలకు నీరు రాకుండా పోతుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు మోత్కూరు మండలానికి గోదావరి నీరు వచ్చేలా, బిక్కేరు వాగు పారేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా

# ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా యాదగిరి గుట్టలో ఆటో డ్రైవర్లకు పోలీసులు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు యాదగిరిగుట్టకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా వ్యవహరిం చాలని సూచించారు. ఆటోలలో ఎక్కువ మందిని ఎక్కించుకోకూడదని, అదేవిధం గా సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. ఆల్కహాల్ సేవించి డ్రైవింగ్ చేయడం మంచిది కాదని సూచించారు. యాదగిరిగుట్టకు వచ్చే భక్తులకు స్థానికులకు సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు ఉందని అన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత కు సంబంధించిన పలు సూచనలను చేశారు. వీటిని విధిగా ప్రతి ఒక్క ఆటో డ్రైవరు అనుసరించాలని కోరారు. కార్యక్రమంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీసులతోపాటు ఆర్టిఏ అధికారు లు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వేల గొంతుల సభకు

# ప్రతి మాదిగ డప్పేసుకొని తరలి రావాలి

## – ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ

భువనగిరి, మేజర్‌న్యూస్ : ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో యస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలని డిమాండ్‌తో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన విజయవంతం చేయాలని ఆత్మకూర్ (యం) మండలం టీ రేపాక గ్రామంలో ఎమ్మార్పిఎస్ – ఎంఎస్పీ ఆధ్వర్యంలో గ్రామ మాదిగ యువత పెద్దలతో డప్పు ప్రదర్శన ప్రచారం నిర్వహించడం జరిగింది. లక్ష డప్పులు వేల గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా సాంస్కృతిక ప్రదర్శనకు ప్రతి మాదిగ ఇంటికి తాళం పెట్టి ఇంటిలో అందరు సంకకు డప్పు వేసుకొని హైదరాబాద్ చేరుకొని మాదిగల శక్తిని ఈ ప్రపంచానికి చూపెట్టాలి అని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల కో ఆర్డినేటర్ మందుల లింగ స్వామి మాదిగ, సీనియర్ నాయకులు ఏనూతుల రాములు మాదిగ, ఏనూతుల కనకయ్య మాదిగ, ఏనుతుల రామచంద్రు మాదిగ, ఏనూతుల భాస్కర్ మాదిగ, ఏనూతుల సోములు మాదిగ, ఏనూతుల మత్యగిరి మాదిగ, ఏనూతుల యాదగిరి మాదిగ, ఏనూతుల ఐలయ్య మాదిగ, ఏనూతుల యాకుబ్ మాదిగ, సిరిపురం బందెయ్య మాదిగ, సిరిపురం శ్రీను మాదిగ, సిరిపురం యాకుబ్ మాదిగ, సిరిపురం నర్సయ్య మాదిగ, ఏనూతుల కిష్టయ్య మాదిగ, అనిల్ మాదిగ, ఏనూతుల లక్ష్మీ నర్సమ్మ మాదిగ, ఏనుతుల పద్మ మాదిగ,మేడ అబ్బమ్మ మాదిగ, మేడ భూలక్ష్మి మాదిగ, మేడ జ్యోతి మాదిగ, సిరిపురం ఎల్లమ్మ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# సూర్య క్యాలెండరు అందజేత



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ప్రజాస్వామ్యంలో పాత్రికేయుల పాత్ర కీలమని చౌటుప్పల్ తహశీల్దార్ పి.హరికృష్ణ అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని తహశీల్దార్ పి.హరికృష్ణకి ఆ మండల సూర్య విలేఖరి చినుకని యువరాజు మంగళ వారం కార్యాలయంలో సూర్య క్యాలెండరు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంతటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను వెలికి తీయడంలో సూర్య పత్రిక పాత్ర కీలకం అని



చౌటుప్పల్ ఆర్డీవో వి.శేఖర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఆర్డివో వి. శేఖర్ రెడ్డికి ఆ చౌటుప్పల్ సూర్య విలేఖరి చినుకని యువరాజు మంగళవారం కార్యాలయంలో సూర్య క్యాలెండరు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంతటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ 5వ యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### - ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల కరపత్రాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ జనవరి 31,ఫిబ్రవరి 1న మహాసభలను విద్యార్థులు అందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ జిల్లా మహాసభలకు 300 మంది విద్యార్థి ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయుచున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు మేధావులు, విద్యావేత్తలు విద్యార్థి ఉద్యమ శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తిరిగి వరుణ్ తేజ్, మండల కమిటీ సభ్యులు, రాము, అంజలి, కీర్తన, శివచరణ్, ప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

### - పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ఇందిరాగాంధీ తెలంగాణ గాయకుదు గద్దర్‌కు పద్మశ్రీ పురస్కారం పై కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని



తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా యుద్ధనౌక గద్దర్ పేరు చిరస్మరణీయమని తెలిపారు. బండి సంజయ్‌ని కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలను కించపరిచే వ్యాఖ్యలపై క్షమాపణ కోరాలని యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం పట్ల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం మంగళవారం చేశారు. ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 30 సంవత్సరాలుగా అనేక సామాజిక ఉద్యమాన్ని సృష్టించి ఉద్యమ ఫలాలను ప్రజలకు అందించిన గొప్ప మహానేత అని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, వృద్ధాప్య, వికలాంగుల పింఛన్ లాంటి పథకాలు రావడానికి మందకృష్ణ పాత్ర గణనీయమని తెలిపారు. మాదిగల కోసమే కాకుండా సబ్బండ కులాల హక్కుల కోసం ఉద్యమించి అనేక నిర్బంధాలను ఎదుర్కొన్న నేత అని తెలిపారు. ఉద్యమ సూర్యుడికి పద్మశ్రీ రావడం పట్ల యావత్ జాతి హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ బోయ రామచందర్, బద్రి లింగయ్య చింతల సాయిలు కట్టెల లింగస్వామి మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్, ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్, బోదుల యాదగిరి శ్రీధర్, ఐఎన్టీయూసీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణ అత్యంత ఆవశ్యకం

### - చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు ఆత్మరక్షణ అత్యంత అవసరమని చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ అన్నారు. జాతీయ టైక్వాండో పోటీలు జనవరి 25, 26న బెంగళూరులో నిర్వహించారు. ఈ పోటీలలో చౌటుప్పల్‌కి చెందిన సాయి టైక్వాండో స్పోర్ట్స్ క్లబ్ 16 మంది విద్యార్థులు పాల్గొన్నారు. టైక్వాండో ఛాంపియన్షిప్ 2024-25లో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రానికి చెందిన సాయి టైక్వాండో స్పోర్ట్స్ క్లబ్ విద్యార్థులు పదిమంది విద్యార్థులు బంగారు పథకాలను కైవసం చేసుకున్నారు, ఆరుగురు రజత పథకాలను కైవసం చేసుకున్నారు. 2024 -25వ జాతీయ టైక్వాండో ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఏసీపి మధుసుధన్ రెడ్డి, సీఐ మన్మధ కుమార్ సమక్షంలో విజేతలకు పథకాలను, ప్రశంస పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ నందగిరి శివసాయి,ఇన్స్ట్రక్టర్ రిషికేష్, హేమంత్, మచ్చ గిరి, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వాయి విశ్వనాథం మృతి బాధాకరం



మోతే మేజర్ న్యూస్ : మంగళవారం విశ్వనాథం మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుమారులను పాల్వాయి నాగేశ్వరరావు సోమేశ్వరరావులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పాల్వాయి విశ్వనాథం ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ, జడ్పీటీసీశీలం ఉమా దేవాలయ కమిటీ ధర్మకర్త కొండ లక్ష్మయ్య మాజీ సర్పంచ్ వాంకుడోత్ చంద్రశేఖర్ మాజీ ఎంపీటీసీ మిడతనపల్లి జానమ్మ పరశురాములు బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి రామారావు సత్యం శ్రీరాములు నరేష్ వెంకటేష్ కర్ణ, ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాలలో మౌలిక వసతుల రూపకల్పనకు కృషి చేయాలి

### అర్హత గల లబ్ధిదారులకు పథకాలు అందేలా చూడాలి

### వివిధ శాఖల అధికారులచే సమీక్ష సమావేశం నిర్వహణ

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నూతనకల్, మేజర్‌న్యూస్ : గ్రామాలలో నెలకొని ఉన్న మౌలిక వసతుల రూపకల్పనకు, సమస్యల పరిష్కారానికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి, మౌలిక వసతుల రూపకల్పనకు అధికారులు సమిష్టి కృషి చేయాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందేలా చూడాలన్నారు. అనంతరం మండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామంలోని కస్తూరి బా పాఠశాలను సందర్శించారు. విద్యపై జరిగిన సమీక్షలో పదవ తరగతి పరీక్షలలో 100% ఫలితాలు సాధించేలా ప్రత్యేక ప్రణాళికతో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని విద్యాధికారులకు సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి గర్భిణి స్త్రీల ఓపి సేవల హాజరు పట్టికలను పరిశీలించారు. నాణ్యమైన వైద్యాన్ని అందించే ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు, గర్భిణీ స్త్రీలు ఎక్కువ శాతం వచ్చేలా జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ్, మండల ప్రత్యేక అధికారి బాలు, ఎంపీడీవో సునీత, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### చింతపల్లి మండలంలో

## అక్రమంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులను వెనక్కి పంపించాలి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : అక్రమంగా చింతపల్లి మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వారి వారి పాఠశాలకు పంపించాలని టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిలువేరు నారాయణ, ముసుగు ఆనంద్ బాబు మండల మండల విద్యాధికారి ఎన్.అంజయ్యకి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా, తమ సొంత ప్రయోజనాల కోసం హైదరాబాదుకు దగ్గరగా ఉన్న చింతపల్లి మండలానికి అనేకమంది ఉపాధ్యాయులు అక్రమంగా వచ్చి పనిచేస్తున్నారు. వారి వివరాలు 1.బి.నాగేంద్రమ్మ, ఎస్.జి.టి. ఎంపిపిఎస్ గన్యానాయక్ తండా, కొండపండ్లపల్లి మండలం నుండి పోలేపల్లి రాంనగర్‌లో పనిచేస్తున్నారు. 2.బి.ప్రియాంక, నేల్వలపల్లి నుండి ఎంపిపిఎస్ పోలేపల్లి రాంనగర్‌లో పనిచేస్తున్నారు. 3.శైలజ, ఎంపీపీ ఎస్.దాసర్లపల్లి, నేరడుకొమ్ము మండలం నుండి ఎంపీపీఎస్ గోడకొండ్లలో పనిచేస్తున్నారు. 4. గీత, ఎస్‌జిటి ఖిల్ల బజార్, దేవరకొండ మండలం నుండి ఎంపిపిఎస్ గొడకొండ్లలో పని చేస్తున్నారు. శిల్ప చెరుకుపల్లి, డిండి మండలం నుండి గోడకొండ్లలో పని చేస్తున్నారు. జ్యోత్స్న, చింతపల్లి నుండి ఖిల్లా బజార్, దేవరకొండ మండలంలో పని చేస్తున్నారు. ఈ ఉపాధ్యాయులందరినీ వారి వారి పాఠశాలలకు పంపించి అక్కడ చదువుకుంటున్న బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

### మోటార్‌సైకిల్ హెల్మెట్ అవగాహన

## ర్యాలీని విజయవంతం చేయాలి

### – లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా జనచైతన్య ,ఓపెన్‌ఐస్,డిఎస్ఆర్ ట్రస్ట్‌ల భాగస్వామ్యంతో లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన స్థానిక పోలీస్టేషన్ నుండి కోదాడ రోడ్డులోని లారి ఓనర్స్ అసోసియేషన్ భవనం వరకు మోటార్ సైకిల్ హెల్మెట్ అవగాహన ర్యాలీలో ద్విచక్ర వాహన దారులు,డ్రైవర్లు,ద్విచక్రషోరూం యజమాన్యాలు, ప్రైవేట్ ట్రావెల్స్ వారు,పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ది హుజూర్‌నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోతి సంపత్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవగాహన ర్యాలీ అనంతరం లారీ అసోసియేషన్ ప్రాంగణం రవాణాశాఖ, పోలీస్ అధికారులతో అవగాహన సదస్సును ఏర్పాటు చేయబడుతుందన్నారు.అవగాహన ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్‌టివో సురేష్‌రెడ్డి,ఎంవిఐ జిలాని, సిఐ చరమందరాజు, ఎస్ఐ ముత్తయ్యలు హజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

## వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృాఎత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృాఎద్ధి కోసం కృాఎషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృాఎష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ–పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో
భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృాఎష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

## లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందిపుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృాఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ – బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృాఎష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృాఎతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృాఎద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది. ఆ బాధలు ఏంచేస్తే పోతాయో లక్ష్యం నిర్ణయించుకోవాలి.

# మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గంలో జరుగుతున్న కొత్త రోడ్ల నిర్మాణము, మరమ్మత్తులు, మౌలిక సదుపాయాల కల్పనపై అధిక నిధులను కేటాయించాలని మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి సీతక్కను మర్యాద పూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించిన మంత్రి వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.

### యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో

# బండి సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం



నూతనకల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం,మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ప్రజా యుద్ధనౌక గద్దర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల యువజన కాంగ్రెస్ అద్యక్షులు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో బండి సంజయ్ దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ దేశప్రధానిగా విశిష్ట సేవలు అందించి,గరీబ్ హఠవో నినాదంతో పేద ప్రజలకు సేవలు చేసిన ఇందిరాగాంధీ పై, తన ఆట పాట, సాహిత్యం ద్వారా ప్రజలను చైతన్య పరచిన ఉద్యమ దీపిక గద్దర్ పై బండి సంజయ్ మతిస్థిమితం లేకుండా మట్లాడటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ చురకంటి చంద్రారెడ్డి,మాజీ ఎంపీటీసీ బండపల్లి సాగర్,మాజీ సర్పంచ్ గాజుల వెంకటయ్య,మండల కాంగ్రెస్ నాయకులు బాణాల మల్లారెడ్డి,బద్దం వెంకటరెడ్డి,వెంపల్లి కోటిరెడ్డి, లావుడ్యా శ్రీధర్ నాయక్, మిర్యాల యువజన కాంగ్రెస్ అద్యక్షులు కాస శంకర్, సోషల్ మీడియా కోఆర్డీనేటర్ బొల్క సైదులు యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు మూడ్ మోహన్ నాయక్, సానబొయిన శంకర్,బండపల్లి మహేష్,బుల్లేష్,బండపల్లి సంపత్, సమ్మెటి వెంకట్, సతీష్,కలిమ్,మస్కాపురం ప్రవీణ్, ఎన్ ఎస్ యు ఐ మండల కోఆర్డీనేటర్ మరికంటి అశోక్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలలో భాగంగా బహిరంగ వేలంపాట

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: పట్టణ పరిధిలోని ఫణిగిరిగుట్ట వద్ద ఈ నెల 11 నుండి 15వ వరకు జరగనున్న శ్రీవేణుగోపాల సీతారామచ ంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 30వ తేదీన దేవాలయం నందు కొబ్బరికాయలు అమ్ముకునేందుకు, తేజార్ వసూలు చేసుకునే హక్కు కొరకు బహిరంగవేలం పాట నిర్వహిస్తు న్నట్లు ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనదలచిన వారు ముందుగా నిర్ణీత డిపాజిట్ రూ.20 వేలు చెల్లించాలన్నారు. వేలములకు సంబంధించి పూర్తి వివరాలకు దేవస్థాన కార్యాలయ పనివేళలలో సంప్రదించాలని ఆలయ ఈవో తెలిపారు.

# ప్రజల పక్షాన పోరాడే జెండా ఎర్రజెండా : గుంజ వెంకటేశ్వర్లు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ప్రజల పక్షాన పోరాడే జెండా ఎర్రజెండా అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చెట్లముకుందాపురం గ్రామంలో సిపిఎం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామసభలలో ఆత్మీయబరోసా పథకంలో ఉపాధిహామీ పనులలో 20రోజులు పని దినాల విధానాన్ని ఎత్తివేయాలన్నారు. గ్రామాలలో వంద ల కొద్ది మంది ఉపాధి హామీపై జీవిస్తున్నారని భూమిలేని ప్రతి కుటుంబానికి ఆత్మీయబరోసా ఇవ్వాలన్నారు. అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ఎటువంటి షరతులు లేకుండా రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. శ్రీరామ్‌సాగర్ నీరు విడుదల చేసినట్లయితే చివరు ఆయకట్టు వరకు పారుగంత జరిగి రైతులకు మేలు జరుగుతుందన్నారు. ప్రస్తుతం అందరికి నీళ్ళు అందరికి రైతులు కన్నీరు పెడుతున్నారన్నారు. చీదెళ్ళలో డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇప్పటి వరకు పంపిణీ చేయకపోవడం బాధాకరమని తక్షణమే అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల కమిటి సభ్యులు మడ్డి అంజిబాబు, మాజీ సర్పంచ్ గుర్రం గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి అంజనపెల్లి పిచ్చమ్మ, నాయకులు అంజనపెల్లి జానయ్య, అనంతుల గుర్వయ్య కట్టెల జార్జి, సూరపల్లి చంద్రయ్య, అంజనపల్లి వెంకటయ్య, రాంపంగి వెంకటయ్య, రాంపంగి మంగమ్మ, రాంపంగి పిచ్చయ్య, రాంపంగి జానకి రాములు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి నోరు అదుపులో పెట్టుకోని మాట్లాడాలి

### ఎలిమినేటి అభినయ్



సూర్యాపేట, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు ఇందిరాగాంధీ, గద్దర్ పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే ఖబర్దార్ అని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, తాజా మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ హెచ్చరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నామనే అహంకారంతో నోటికి ఏదివస్తే అది మాట్లాడితే సహించేది లేదన్నారు. మంగళవారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పేరు, ఫోటోతో ఇందిరమ్మ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిస్తుంటే బిజెపి నాయకులు ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ప్రజాయుద్ధ నౌక గద్దర్ పట్ల ఆయన మాట్లాడిన తీరు సరైందికాదన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే బయట తిరగనివ్వమని ఖబర్దార్ అని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పేరుతో సంక్షేమ పథకాలు పెడితే తప్పేముందని ప్రశ్నించారు. మావోయిస్టులకు ఎంపి, ఎమ్మెల్యే టిక్కెట్లు ఇస్తే తప్పులేదుకానీ రాష్ట్ర ప్రభుత్వం పద్మఅవార్డులకు గద్దర్ పేరును ప్రదిపాదిస్తే తప్పు వచ్చిందా అని ప్రశ్నించారు. పద్మ అవార్డులను కేంద్ర ప్రభుత్వం ఇస్తుందా లేదా బిజెపి పార్టీ ఇస్తుందో ఆయన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ చరిత్రపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బండి సంజయ్‌ను బయట తిరగనివ్వరన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, నియోజక వర్గ అధ్యక్షులు జావిద్‌బేగ్, పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్‌అలీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బొడ్డు సాయి, నాయకులు నాగుల వాసు, రుద్రంగి రవి, శబరి, పందిరి మల్లేష్, సాజీద్, శివ, నాని, సమీర్, నరేష్, అనిల్, సుధీర్, నాగరాజు, మణికంఠ, రాపర్తి శ్రీనివాస్, సమీర్, వీరయ్య పాల్గొన్నారు.

# పేదకుటుంబాలలో వెలుగులు నింపేందుకు కుట్టుమిషన్లు, సైకిళ్ళ పంపిణీ



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపేందుకు వారికి కుట్టుమిషన్లు, సైకిళ్లను పంపిణీ చేయడం జరుగుతుందని కమ్యూనిటి డెవలప్‌మెంట్ సెంటర్ (సిడిసి) అధ్యక్షుడు వంగాల రత్నప్రసాద్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కమ్యూనిటి డెవలప్‌మెంట్ సెంటర్ కార్యాలయంలో హోప్‌కేర్ సెంటర్ అండ్ కిట్ దా కింగ్‌డం, వివైఆర్ (వంగాల యేసు రత్నం ఫౌండేషన్) సహకారంతో నిరుపేద మహిళలకు 50 కుట్టుమిషన్లు, నిరుపేద విద్యార్థుల కొరకు వారి తల్లిదండ్రులకు 50 సైకిళ్లను పంపిణీ చేసి మాట్లాడారు. మహిళల అభివృద్ధి సమాజాభివృద్ధికి చిహ్నామని తెలిపారు. కుట్టుమిషన్ల ద్వారా మహిళలు ఉపాధి పొంది కుటుంబానికి అండగా ఉండేలా ప్రతి సంవత్సరం కుట్టుమిషన్లు పంపిణీ చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. అవకాశాలను అందిపుచ్చుకొని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బొజ్జ ప్రశాంత్, వంగాల లాజరస్, సంద్రపాటి లాజరస్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణం మహోత్సవం

భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న కృపానిది గురూజీ కర్ణాటక.